# తెలుగు (ప్రథమ భాష)

## 8,9 వ తరగతులు

## సంగ్రహణాత్మక మూల్యాంకనం

$80 \times 1 = 80$

(బహుళైచ్ఛిక ప్రశ్నలు)

# 8వ తరగతి

## మార్కుల కేటాయింపు

| | | | |
|---|---|---|---|
| అవగాహన-ప్రతిస్పందన - | 24×1 | = | 24 |
| వ్యక్తీకరణ-సృజనాత్మకత - | 36×1 | = | 36 |
| పదజాలం భాషాంశాలు | 20×1 | = | 20 |
| | | | 80 |

# 8వ తరగతి

# అవగాహన ప్రతిస్పందన

పద్య పూరణభావం-బహుళైచ్ఛిక ప్రశ్నలు - 8×1 = 8

పరిచితగద్యం - బహుళైచ్ఛిక ప్రశ్నలు - 4×1 = 4

అపరిచితగద్యం - బహుళైచ్ఛిక ప్రశ్నలు - 4×1 = 4

పరిచిత పద్యం - బహుళైచ్ఛిక ప్రశ్నలు - 4×1 =
4

అపరిచిత పద్యం - బహుళైచ్ఛిక ప్రశ్నలు - 4×1 =

# అవగాహన-ప్రతిస్పందన

## ప్రశ్నల స్వరూపం

కంఠస్థ పద్యాలు - ప్రశ్నలు 8×1 = 8

(1) పద్యపాదం తర్వాత పాదం గుర్తించుట

(2) పద్యపాదం ముందుపాదం గుర్తించుట

(3) పద్యపాదాలు సక్రమంగా అమర్చడం

(4) పద్యపాదంలో పదాలు సరైనక్రమంలో అమర్చడం

(5) పద్యపాదంలో శేషభాగాన్ని గుర్తించుట

(6) పద్యపాదానికి తగినభావం గుర్తించుట

(7) భావానికి సరైనపాదం గుర్తించుట

(8) భావంపై ప్రశ్న

(9) పద్యపాదభావం ఏ పదంతో ప్రారంభించాలో గుర్తించుట

# మాదిరి ప్రశ్నలు

(1) అమిత పరాక్రమంబును, రయంబును కల్గు ఖేచరో

(తర్వాత వచ్చే పద్యపాదం గుర్తించండి)

1. త్తము గలదేని, భూరి భుజ దర్పము శక్తియు నేర్పడంగ మా
2. కమృతము దెచ్చియిమ్మనిన నవ్వి హగేంద్రుడు సంతసంబునన్
3. త్తముడవు నీవునీదయిన దాస్యము వాపికొనంగ నీకుజి
4. క్షారతినున్న యుగ్రభుజగంబుల రెంటిని గాంచి చెచ్చెరన్

(2) "వనకరి చిక్కె మైనసకు" - ఈ పద్యపాదానికి సరైన భావాన్ని గుర్తించండి.

1. నోటి రుచికి ఆశించి చేప చిక్కుతుంది
2. దురదను పోగొట్టుకోవడానికి ఏనుగు చిక్కుతుంది
3. సంగీతానికి లొంగి పాము చిక్కుతుంది.
4. అందానికి బానిసయై జింక చిక్కుతుంది

# పరిచితగద్యం

గ్రాడ్యుయేట్ ఏరోనాటికల్ ఇంజనీర్‌గా నేను హెచ్.ఎ.ఎల్. నుంచి బయటికి వచ్చేటప్పటికి ఆకాశయానం గురించిన నా చిరకాల స్వప్నాన్ని నిజంచేసే రెండు ఉపాధి అవకాశాలు నాముందుకొచ్చాయి.

(1) పై పేరా రచయిత ఏ ఇంజనీరు?

1. సివిల్  2. ఆకాశం

3. ఏరోనాటికల్  4. హెచ్. ఎ. ఎల్

(2) పై పేరా రచయితకు ఎన్ని ఉద్యోగావకాశాలు వచ్చాయి?

1) 2  2) 3  3) ఏరోనాటికల్  4) ఒక ఉద్యోగం

## అపరిచిత పద్యం

అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ!

(1) పై పద్యంలో దేని గురించి చెప్పారు?

1. మాట 2. అల్పుడు 3. సజ్జనుడు 4. కంచు

(2) కనకంతో ఎవరిని పోల్చారు

1. కంచు 2. సజ్జనుడు 3. అల్పుడు 4. పలుకు

# 9వ తరగతి

# పేపర్ - 1

| | | | |
|---|---|---|---|
| 1. | ప్రతిపదార్థం | - | 4 × 1 = 4 |
| 2. | పద్య పూరణ భావం | - | 4 × 1 = 4 |
| 3. | పరిచిత గద్యం | - | 4 × 1 = 4 |
| 4. | చిన్న ప్రశ్నలు | - | 8 × 1 = 8 |
| 5. | పెద్ద ప్రశ్నలు | - | 10 × 1 = 10 |
| 6. | పదజాలం - భాషాంశాలు | - | 10 × 1 = 10 |

# 9వ తరగతి

# పేపర్ - 2

| | | | |
|---|---|---|---|
| 1. | సంఘటనాక్రమం | - | $4 \times 1 = 4$ |
| 2. | అపరిచిత పద్యం | - | $4 \times 1 = 4$ |
| 3. | అపరిచిత గద్యం | - | $4 \times 1 = 4$ |
| 4. | లఘు ప్రశ్నలు | - | $4 \times 1 = 4$ |
| 5. | ఉపవాచకం | - | $4 \times 1 = 4$ |
| 6. | సృజనాత్మకత | - | $10 \times 1 = 10$ |
| 7. | పదజాలం - భాషాంశాలు | - | $10 \times 1 = 10$ |

# 9వ తరగతి

**ప్రతిపదార్థం పై ప్రశ్నలు** **4 × 1 = 4**

1. పదచ్ఛేదం పై ప్రశ్న
2. అన్వయక్రమంపై ప్రశ్న
3. ప్రతిపద అర్థాలిచ్చి పద్యపాదం గుర్తించమనుట
4. పాదాన్ని ఇచ్చి ప్రతిపదార్థం గుర్తించమనడం.

# ప్రతిపదార్థం పై మాదిరి ప్రశ్నలు

**1) పగయడఁగించు టెంతయు శుభం, బది లెస్స, యడంగునే పగం (సరైన పదచ్ఛేదంను గుర్తించండి.)**

1. పగ, యడగించు, టెంతయు, శుభం, బది లెస్స, యడంగునే, పగన్
2. పగ, అడగించుట, ఎంతయు, శుభంబు, అది, లెస్స, అడంగునే, పగన్
3. పగయ, డగించు, టెంతయు, శుభంబది, లెస్స, యడంగునేపగం
4. పగ, యడగించుట, యంతయు, శుభంబది, లెస్స, యడంగునే, పగన్

2) నే మిగతిఁ దలంచినం బగకు మేలిమి లేమి ధ్రువంబు గేశవా! (సరైన అన్వయక్రమం గుర్తించండి.)

1. కేశవా, ఏమిగతి, తలంచినన్, పగకు, మేలిమి, లేమి, ధ్రువంబు
2. ఏమిగతి, తలంచినన్, మేలిమి, పగకు, లేమి, కేశవా, ధ్రువంబు
3. ధ్రువంబు, తలంచినన్, పగకు, మేలిమి, ఏమిగతి, లేమి, కేశవా
4. తలంబినన్, ధ్రువంబు, మేలిమి, పగకు, లేమి, కేశవా, ఏమిగతి

## సంఘటనా క్రమంలో అమర్చండి

అ) సీసాపెంకులు ఘళ్ళున చెదిరిపడ్డాయి.

ఆ) ఆ ప్రదేశం అంతా అత్తరు సౌరభంతో గుప్పుమంది.

ఇ) సీసా భళ్ళుమంది

ఈ) అసహనంతో అత్తరు సీసాను నేలకేసి కొట్టాడు

1) అ, ఆ, ఇ, ఈ

2) ఈ, ఇ, అ, ఆ

3) ఈ, ఇ, ఆ,అ

4) ఈ, ఆ, అ,ఇ

# వ్యక్తీకరణ - సృజనాత్మకత ప్రశ్నలు అడిగే వ్యవహార రూపాలు

1. కరపత్రం
2. పోస్టర్
3. సంభాషణ
4. లేఖ
5. కార్టూన్
6. వ్యాసం

# వ్యక్తీకరణ - సృజనాత్మకత ప్రశ్నలు అడిగే వ్యవహార రూపాలు

7. ఆత్మకథ
8. స్టేట్‌మెంట్
9. వార్త
10. సమీక్ష
11. పాఠ్యాంశంపై ప్రత్యక్ష ప్రశ్నలు

# కరపత్రం

## ఉచిత వైద్యశిబిరం

ఇబ్రహీంపట్నం - విజయవాడ తేది: **28-11-2017**

ప్రారంభకులు: శ్రీ కె. మురళీకృష్ణ డి.ఎస్.పి.

క్యాంప్‌లో పాల్గొను డాక్టర్లు

1) డా ॥ ఆష్రిఫిన్ - స్త్రీల వైద్యనిపుణులు

2) డా ॥ లక్ష్మీప్రసాద్ - గుండెవైద్య నిపుణులు

3) డా ॥ శామ్యూల్ - నరముల వైద్యనిపుణులు

ఉచితంగా మందులు ఇవ్వబడును.

నిర్వహించువారు

మదర్‌థెరిస్సా సేవా సంఘం

ఇబ్రహీంపట్నం

**పై కరపత్రం ఆధారంగా జవాబులు గుర్తించండి.**

1. **వైద్యశిబిరాన్ని ఎవరు నిర్వహిస్తున్నారు?**

(1) డా॥అప్రిషిన్ (2) కె. మురళీ కృష్ణ

(3) మదర్‌థెరిస్సా సేవాసంఘం (4) డా॥ లక్ష్మీప్రసాద్

2. **ఈ కింది వాటిలో సత్యాలు గుర్తించండి.**

(అ) అప్రిషిన్ స్త్రీలవైద్య నిపుణులు

(ఆ) మురళీకృష్ణ గుండె వైద్య నిపుణులు

(ఇ) లక్ష్మీ ప్రసాద్ వైద్యశిబిరం ప్రారంభకులు

(ఈ) శామ్యూల్ నరముల వైద్య నిపుణులు

(1) అ, ఇ (2) అ, ఈ (3) ఆ, ఈ (4) ఇ, ఈ

# పోస్టర్

## సత్యహరిశ్చంద్ర (నాటక ప్రదర్శన)

సత్యసంధుడు, త్రిశంకునందనుడు, షోడశదానవినోది,

షట్చక్రవర్తులలో అగ్రగణ్యుడైన

సత్యహరిశ్చంద్ర నాటకం చూడండి.

ది: 13-12-2017 సాయంత్రం - 6గంటలకు

వేదిక : తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం, విజయవాడ

టిక్కట్టు వెల : 50/-

సమర్పించువారు -సురభి నాటకసమాజం, గుంటూరు.

1. **హరిశ్చంద్రుని గొప్పగుణం ఏది?**

(1) సత్యసంధుడు కావడం

(2) త్రిశంకునందనుడు కావడం

(3) రాజ్యపరిపాలన చేయడం

(4) రాజ్యం, సంపదలు కోల్పోవడం.

## సంభాషణ

**నవీన్** : సాక్షి వ్యాసాలలో జంఘాలశాస్త్రి ప్రసంగం బాగుంటుంది కదా!

**కిరణ్** : తెలుగు వచ్చినా మాట్లాడని వారంటే ఆయనకు కోపం కదా!

**నవీన్** : అధ్యక్షుడు ఆంగ్లంలో ఉపన్యాసం ఇవ్వడం వలన మంచి జరిగింది.

కిరణ్ : ఏమిటి? మంచి జరిగిందా?

**నవీన్** : అవును, లేకపోతే జంఘాలశాస్త్రి గారికి తెలుగు భాష పైగల ఇష్టం మనకు తెలిసేది కాదు కదా!

(1) జంఘాలశాస్త్రి ఎవరు?

1. తెలుగు పండితుడు
2. తెలుగుభాషాభిమాని
3. ఒక పాత్ర
4. వృద్ధుడు

(2) ఆంగ్లంలో ఉపన్యాసం ఎవరిచ్చారు?

1. జంఘాలశాస్త్రి
2. సాక్షి
3. కిరణ్
4. అధ్యక్షుడు

# లేఖ

ప్రియమైన మిత్రునికి,

నేను ఈమధ్యనే తిక్కన రచించిన భారతం చదివాను. అద్భుతంగా ఉంది. ఆయన కవిత్వంలో నాటకీకరణ ప్రధానాంశం. ఆయనకు కవిబ్రహ్మ అనే బిరుదు కూడా ఉంది. నువ్వు భారతం చదువు.

ఇట్లు

నీ మిత్రుడు

సమీర్.

1. తిక్కన భారతంలో ఎన్ని పర్వాలు రచించాడు?

(1) 12 (2) 6 (3) 15 (4) 18

2. తిక్కన రచనలలో ప్రధానఅంశం ఏది?

(1) అక్షరరమ్యత

(2) నానారుచిరార్థసూక్తి నిధిత్వం

(3) ప్రసన్నకథా కలితార్థయుక్తి

(4) నాటకీయత


మీరేమో బయటకెళ్తారు.. నన్నేమో బేబి కేర్ సెంటర్‌కు
పంపిస్తారు. తాతయ్యని, నాయనమ్మని తీసుకురావచ్చు
కదా...! కనీసం వాళ్లతోనైనా సరదాగా
గడుపుతా! పక్కింటి పింకీ
వాళ్ళు, వాళ్ళ తాతయ్యతో
మంచి మంచి కథలు
చెప్పించుకుంటారు...
తెల్సా...!

**పై చిత్రం ఆధారంగా జవాబులు గుర్తించండి.**

**1. పై కార్టూన్‌ను బట్టి మీరేమి గ్రహించారు?**

(1) వారిది సమిష్టి కుటుంబం

(2) వారిది వ్యష్టి కుటుంబం

(3) పిల్లవాడిని బేబికేర్ సెంటర్‌కు పంపరు

(4) రోజూ నానమ్మ, తాతయ్య చెప్పే కథలు వింటాడు

**2. ఇల్లు అంటే ఎలా ఉండాలి?**

(1) అందమైన భవనం

(2) ధనంతో నిండి ఉండేది

(3) ఆస్తులు - అంతస్తులు గలది

(4) ప్రేమానురాగాల నిలయం

## అజంతా చిత్రాలు (వ్యాసం)

- నార్ల వేంకటేశ్వరరావు

భారతదేశ ఔన్నత్యాన్ని శిఖరాయమానం చేసేవి అజంతా చిత్రాలు. ఇవి మహారాష్ట్రలో ఔరంగాబాద్‌కు సమీపంలో ఏర్పడిన గుహల్లోని చిత్రాలివి. ఆగుహల్లో విరివిగా బౌద్ధజాతక కథలు, అందాలొలుకుతున్న స్త్రీల చిత్రాలున్నాయి. పర్షియన్ రాయబారికి దర్శనమిస్తున్న మహీపాలకులను చూడవచ్చు. ఇవి మానవ కళా వికాసానికి తార్కాణాలు .......

## మాదిరి ప్రశ్న

(1) అజంతా చిత్రాల్లో ఎవరి జాతక కథలు ఎక్కువగా ఉన్నాయి.

1. బుద్ధుడు
2. నార్ల వేంకటేశ్వరరావు
3. పర్షియన్ రాయబారి
4. మహీపాలకులు

# ఆత్మకథ

నా జీవితంలో బాల్యదశ గుర్తుకు తెచ్చుకోగానే జ్ఞాపకాల దొంతరలు నా ముందు పరచుకుంటాయి. నేను ఇంత నీతి మంతునిగా రూపు దిద్దబడటానికి, మంచిప్రవర్తన, నడవడి గలవానిగా తయారవడానికి కారణం నీతి పరిమాళాలులోని పద్యాలే! చదువది ఎంత కల్గిన .... అనే పద్యం, భూషలు గావు మర్త్యులకు .... వంటి అనేక పద్యాలు నా జీవితానికి బంగారు బాటవేశాయంటే అతిశయోక్తి కాదు.

**(1) పై పేరా రచయితను ఉత్తముడిగా రూపొందించినవి ఏవి**

1. పద్యాలు
2. నీతి పరిమళాలు
3. నీతి పరిమళాలలోని పద్యాలు
4. నీతులు

**(2) పై ఆత్మకథ ఎవరిది?**

1. పద్యరచయిత
2. కవి
3. పద్యాభిమాని
4. పాఠకుడు

## స్టేట్ మెంట్

**పెద్దమనిషి:** మీ శిష్యులు సృష్టించిన ‘గుశ్వం’ మాత్రం కలకాలమూ ఉంటుంది. మీరు, మీ శిష్యులు చిరకాలం వర్ధిల్లుతారు. తెలుగు జాతి జానపద చరిత్రలో! సెలవు!

పై వాక్యాలు ఎవరు ఎవరితో అన్నారు?

(1) పరమానందయ్య శిష్యులతో

(2) శిష్యులు పరమానందయ్యతో

(3) పెద్ద మనిషి పరమానందయ్యతో

(4) పరమానందయ్య పెద్దమనిషితో

# వార్త

చియ్యేడు! ఈ రోజు ఈ గ్రామస్తుడైన పుట్టపర్తి నారాయణాచార్యులు గారి జయంతి సభ జరిగింది. అనంతపురం జిల్లాకే ఆ సరస్వతీపుత్రుడు గర్వకారణమని వక్తలు ప్రశంసించారు. కూచిపూడి భాగవతులు సత్వరజస్తమోగుణాలున్న శివతాండవం కావ్యం ప్రదర్శించారు. ఆమహాకవి ప్రభను గుర్తుచేశారు.

1. **నారాయణాచార్యుల వారి బిరుదు గుర్తించండి**

(1) పుట్టపర్తి

(2) శివతాండవం

(3) మహాకవి

(4) సరస్వతీపుత్ర

2. **పుట్టపర్తి వారి స్వగ్రామమేది?**

(1) అనంతపురం

(2) చియ్యేడు

(3) కూచిపూడి

(4) గ్రామస్తుడు

# Thank You